## మీ ఓటు రైతుబంధుకా?

# రాబంధులకా?

- కరెంటు కష్టాలతో కర్ణాటక కటకట
- కేటీదొడ్డిలో రోడ్‌షో..
- నందిన్నెకు చెందిన 300మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక
- కాంగ్రెస్ వస్తే సంక్షోభం, అంధకారం
- నిరంతర ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..
- కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..
- గద్వాల అభివృద్ధి కోసం మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- కొత్తపల్లి, చెనుగోనిపల్లి, కేటీదొడ్డిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



గద్వాల మండలం కొత్తపల్లిలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

గద్వాల రూరల్, అక్టోబర్ 30 : ''అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదు.. పల్లెలు, పట్టణల్లో అభివృద్ధి శూన్యం. అవినీతి తప్పా వారు చేసిందేమీ లేదు. స్వరాష్ట్రంలో కేసీఆర్ సీఎం అయ్యాక తొమ్మిదేండ్లలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. రైతుబంధు పథకంతో అన్నదాతల బతుకుల్లో వెలుగులు నింపింది. ప్రజలారా ఆలోచించండి. మీ ఓటు రైతుబంధుకా? రాబంధులకా?'' అని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల మండలం కొత్తపల్లి, చెనుగోనిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మహిళలు, యువకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి గ్రామాల్లోకి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెసోళ్లను నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు ఎంతో అనుకూలంగా ఉన్నదని వివరించారు. మరోసారి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. అనంతరం రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప మట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ అశోక్‌రెడ్డి, గుర్రం అనంతమ్మ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**'కర్ణాటక' పరిస్థితులను గమనించాలి**

కేటీదొడ్డి, అక్టోబర్ 30 : సంక్షేమం, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని, పేదలను అన్ని విధాలుగా ఆదుకునేది ఈ పార్టీయేనని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందిన్నెకు చెందిన బీజేపీ సర్పంచ్ చిన్న భీమరాయుడుతోపాటు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 300మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని పరిస్థితులను ప్రజలు గమనించాలని, అక్కడి రైతుల తిప్పలు అన్నీఇన్నీ కావన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కర్ణాటక రైతుల గతే మనకు పడుతుందని, అలాంటి పరిస్థితి రాకూడదనే ఇంతమంది బీఆర్ఎస్‌లో చేరారని వివరించారు. ఇచ్చిన హామీలనే ఆ పార్టీ నేరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, నాయకులు చక్రధర్‌రావు, సర్పంచ్ ఆంజనేయులు, రంగారెడ్డి, హరిప్రసాద్‌గౌడ్, యుగేందర్‌గౌడ్, నజీర్, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో ఎమ్మెల్యే బండ్లకు మద్దతు తెలుపుతున్న ప్రజలు

# జనరంజక పాలన

- ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 30 : ఎవరెన్ని కుట్రలు పన్నినా.. ప్రజలకు చేసిన మంచే మమ్మల్ని మూడోసారి అధికారంలోకి తీసుకొస్తుందని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మండలం తువ్వగడ్డ తండా, ఫత్తేపూర్, భవానీతండా, పల్లెగడ్డతండా, బోడబండతండాలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు వెళ్లిన మంత్రికి మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచేసిందని, కనీసం కరెంటు కూడా ఇవ్వడం చేతకావడం లేదన్నారు. దీంతో రైతులంతా నష్టపోయి రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుండగా.. వారి కడుపుకొట్టేలా రైతుబంధును ఆపేందుకు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌ను ఇప్పటికే ప్రజలు పాతరేసేందుకు నిర్ణయించుకున్నారని, ప్రజల మధ్య కులమతాల పేరుతో చిచ్చుపెట్టే బీజేపీ పార్టీ తెలంగాణలో అడ్రస్ లేకుండా పోవడం ఖాయమన్నారు. ఫత్తేపూర్‌కు చెందిన బీజేపీ నాయకులు శేఖర్, వెంకట్రాములు, శ్రీశైలం, మల్లేశ్, ఖాసీం, కృష్ణ, వెంకటయ్య మంత్రి సమక్షంలో చేరారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతరు

- ఇంటింటికీ తిరిగి సంక్షేమాన్ని వివరించాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 30 : కాంగ్రెస్ చేప్పే ఆరు గ్యారెంటీలకు ఆశపడి ఓటు వేస్తే గ్యారెంటీగా మోసపోతరని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఓటర్లకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన మాజీ కౌన్సిలర్లు జయమ్మానరసింహులు, సునీతానర్సింహులు, నాయకులు నెమలకంటి రామాంజనేయులు, విజయ్, సద్దల శ్రీను ఆధ్వర్యంలో సుమారు 300మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేశవ్ ఆధ్వర్యంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా గద్వాల మండలం పరుమాల, వీరాపురం గ్రామాలకు చెందిన లక్ష్మన్న, వంశీ, ప్రభుదాస్, సురేశ్, రాము, కిరణ్‌కుమార్, నాగరాజుతోపాటు 50మంది, వీరాపురానికి చెందిన 20మంది, మల్దకల్ మండలం చెర్లగార్లపాడుకు చెందిన వెంకటేశ్వరరెడ్డి, చిన్న ఆంజనేయులు, వెంకటస్వామి, పాపన్న, శంకరన్న, నవీన్, వీరేశ్‌గౌడ్, రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాసులతోపాటు 100మంది పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో, పెద్దతండాకు చెందిన రూప్లానాయక్, వసంత్కుమార్, ఉపేంద్ర, తాన్యానాయక్, యుగంధర్, శంకర్‌తోపాటు 30మంది, కేటీదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన రంజిత్, ఆంజనేయులు, ప్రభు, ఈరన్న, సుల్తాన్, నరేంద్ర, దేవేంద్ర, దేవదాస్‌తోపాటు 50మంది, తూర్పుతండాకు చెంది పీర్యానాయక్, రమేశ్‌నాయక్, రాజునాయక్, గద్వాల మండలం తెలుగోనిపల్లికి చెందిన లక్ష్మన్న, చిన్నరాముడు, భీముడు, వేణుగోపాల్, బీసన్న, పరశురాముడు, శ్రీహరి, చెన్నయ్య, తిమ్మన్నతోపాటు 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సమయం సమీపిస్తున్నందున కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్‌గౌడ్, రాజారెడ్డి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామన్ గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్లు తిమ్మారెడ్డి, సుభాన్, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, నాయకులు విక్రమసింహారెడ్డి, వీరన్న, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, రఘుకుమార్‌శెట్టి, రామకృష్ణనాయుడు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- సీ-విజిల్ యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నామినేషన్ స్వీకరణలో సమయపాలన తప్పనిసరి
- గుర్తుల కేటాయింపులో అప్రమత్తంగా ఉండాలి
- ఈవీఎంల తరలింపులో భద్రత పాటించాలి
- వీసీలో రాష్ట్ర ఎన్నికల అధికారి నితేష్ వ్యాస్



సీసీ పుటేజీలను పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రితిరాజ్, అధికారులు

గద్వాల, అక్టోబర్ 30 : ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సీ-విజిల్ యాప్‌పై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి నితేష్ వ్యాస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా హైదరాబాద్ నుంచి వికాస్‌రాజ్, జిల్లా నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవీఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైనా అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు పోలింగ్ కేంద్రాల జాబితాను అందజేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందులో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని రికార్డు చేసి భద్రపర్చాలన్నారు. తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశామని, అభ్యర్థులకు ఓటరు జాబితా అందిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వీసీలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ, ఏఎస్పీ రవి తదితరులు పాల్గొన్నారు.

**నిఘా పెంచాలి**

ఎన్నికలను విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను ప్రతి రోజూ సందర్శించాలని కలెక్టర్ క్రాంతి అన్నారు. సోమవారం ఎస్పీ, అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, అందుకు సంబంధించిన సీసీ పుటేజీలను చెక్ చేసి సూచలను చేశారు. ఆమె వెంట ఎస్పీ రితిరాజ్, అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాస్, ఆర్డీవో చంద్రకళ తదితరులు ఉన్నారు.

# గిట్టనివారి మాటలు నమ్మొద్దు

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అబ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్, అక్టోబర్ 30 : అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానానికి అధిష్టానం తనకు బీ ఫారం ఇస్తుందని ఎమ్మెల్యే అబ్రహం ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం అలంపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. గిట్టనివారు చాలా మాట్లాడతారు.. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ కండువాలు వేసుకొని ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రచారం చేసే వారిని నమ్మొద్దన్నారు. తాను పార్టీ మారుతున్నాననే ఆరోపణల్లో వాస్తవం లేదని.. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌ను వీడనని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామన్నారు. పార్టీలో సభ్యత్వం లేని నాయకులు చేసే ప్రచారాలను నమ్మొద్దన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ షంషాద్ ఇస్మాయిల్ బేగం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.